


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 181 పేజీలు - 08 వెల - 05/- సోమవారం 29-06-2026


## అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు



2

- కువైట్, బ్రహెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- తమపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ ప్రకటన

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. కువైట్, బ్రహెయిన్‌లలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. కువైట్‌లోని అలీ అల్ సేలం ఎయిర్‌బేస్, బ్రహెయిన్‌లోని పోర్ట్ సల్మాన్‌లో ఉన్న అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్‌పై ఈ దాడులు జరిగినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) ధృవీకరించింది.

2



## సీషెల్స్ పర్యటనలో మోదీకి ఘన స్వాగతం

● ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం ● 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అవార్డుతో సత్కారం ● పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం ● సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత ● మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ

## అమరావతి ఉద్రిక్తతలు

అంబటి రాంబాబుపై కేసు...బొత్స ఆగ్రహం

- అమరావతి రాజధాని ప్రాంతంలో ఘర్షణల నేపథ్యంలో మూడు కేసులు నమోదు
- వైసీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు
- టీడీపీ నేతలపైనా కేసు నమోదు
- వైసీపీ నేతలపై దాడిని ఖండించిన బొత్స
- రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో శనివారం చోటుచేసుకున్న ఘర్షణలు, దాడులకు సంబంధించి పోలీసులు మూడు వేర్వేరు కేసులు నమోదు చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలను నిందితులుగా చేర్చడంతో ఈ వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కింది. భూసమీకరణను వ్యతిరేకిస్తున్న రైతులను పరామర్శించేందుకు వెళ్లిన వైసీపీ నేతల పర్యటన ఉద్రిక్తతలకు దారితీయడం తెలిసిందే. వివరాల్లోకి వెళితే, పెనుమక గ్రామానికి చెందిన మాణిక్యం అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు

మిగతాది 2లో



2

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు

## లేఖ రాసిన సీఎం

● తోతాపురి మామిడి రైతులను ఆదుకోవాలని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ ● అంతర్జాతీయ మార్కెట్ సమస్యలతో నిలిచిపోయిన మామిడి గుజ్జు ఎగుమతులు ● భారీగా పడిపోయిన తోతాపురి ధరలు.. తీవ్రంగా నష్టపోతున్న రైతులు ● మామిడి కొనుగోలుకు రూ. 281 కోట్లు కేటాయించాలని కేంద్రానికి వినతి ● రైతుల కోసం ప్రత్యేక ధరల వ్యత్యాస చెల్లింపు పథకం అమలు చేయాలని విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. రైతులను ఆదుకునేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖ

# సౌదీలో ఘోర ప్రమాదం..

## హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది దుర్మరణం

మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ సంతాపం



సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది.

● సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్ ● ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి ● రస్ తనూరా తీరంలో ఆదివారం ఉదయం ఈ ఘటన ● ప్రమాద కారణాలపై సౌదీ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశం



సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన

మిగతా 2లో



## అమరావతిలో ప్రజల తిరుగుబాటుతో వైసీపీ తోక ముడిచింది: మంత్రి

● అమరావతిలో ప్రజా తిరుగుబాటుతో వైసీపీ వెనక్కి తగ్గిందన్న మంత్రి గొట్టిపాటి
● వైసీపీ కుట్రలను మహిళలు, రైతులే అడ్డుకున్నారని వ్యాఖ్య
● అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పేరుతో అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శ
● నేర రాజకీయాలను ప్రభుత్వం సహించబోదని స్పష్టీకరణ

శనివారం నాడు అమరావతిలో జరిగిన ప్రజా తిరుగుబాటుతో వైసీపీ అల్లరి మూకలు తోక ముడిచాయని, వారి కుట్ర రాజకీయాలను స్థానిక మహిళలు, రైతులే సమర్థంగా తిప్పికొట్టారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కుట్రల ముసుగులో మరోసారి ప్రజలను మోసం చేయాలని ప్రయత్నించిన వైసీపీ

మిగతాది 2లో

ఎస్ఎల్ బీసీ -- డిండి ప్రాజెక్టులను

# పూర్తి చేస్తాం

- మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం
- నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్
- రూ.1,306 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- కనగల్ మండలంలో పైలాన్ ఆవిష్కరణ

రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్‌లో రూ.1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్డు ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు.



'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్-ఎల్‌బీసీ--డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

మిగతాది 2లో

# నిజామాబాద్

## ఘటనపై రాజకీయ దుమారం

సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జాతీయ నేత డిమాండ్

- నిజామాబాద్‌లో ప్రిన్సిపాల్‌పై బీజేపీ నేతలు దాడి చేశారన్న ఆరోపణలు
- స్కూల్‌లో ఉర్దూ బోధించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నేతలు
- పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందంటూ వీడియో వైరల్
- ఘటనకు నిరసనగా సోమవారం నిజామాబాద్ జిల్లా బంద్‌కు పిలుపు



నిజామాబాద్ జిల్లాలో ఓ పాఠశాలలో ఉర్దూ బోధిస్తున్నారన్న కారణంతో ప్రిన్సిపాల్‌పై కొందరు బీజేపీ నేతలు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసుల సమక్షంలోనే ప్రిన్సిపాల్‌ను చెంపదెబ్బ కొడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయంపై రాజకీయంగా దుమారం రేగింది.

మిగతాది 2లో

## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత

- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు
- తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని ఆవేదన



2

# నిజామాబాద్ ఘటనపై రాజకీయ దుమారం

### అసలేం జరిగింది?

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని భారత్ చంద్ర పాఠశాలలో శనివారం ఈ ఘటన జరిగింది. పాఠశాల యాజమాన్యం ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ అమెర్ ఖాన్, ఉర్దూను ద్వితీయ భాషగా బోధించేందుకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొందరు స్థానిక బీజేపీ నేతలు పాఠశాలలోకి ప్రవేశించి, తమ పిల్లలకు ఉర్దూ పాటలు, మతపరమైన అంశాలు నేర్పుతున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వారు ప్రిన్సిపాల్ అమెర్ ఖాన్‌పై దాడి చేసి, చెంపదెబ్బ కొట్టారు. ఈ ఘటనపై కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ షమా మొహమ్మద్ తీవ్రంగా స్పందించారు. ప్రిన్సిపాల్‌పై దాడి చేస్తున్న వీడియోను ఎక్స్ లో పోస్ట్ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. “తెలంగాణలోని ఓ పాఠశాలలోకి బీజేపీ గూండాలు చొరబడి, పోలీసుల ముందే ఉర్దూ బోధిస్తున్న ఉపాధ్యాయుడిపై దాడి చేశారు. ఈ ఘటనలో సంబంధిత పోలీసు అధికారులను సస్పెండ్ చేసి, బీజేపీ గూండాలను కఠినంగా శిక్షించాలి” అని ఆమె డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ చెప్పే ‘సబ్ కా సాథ్, సబ్ కా వికాస్’ ఎక్కడ? అని ఆమె ప్రశ్నించారు.

### ప్రిన్సిపాల్ ఆవేదన

మరోవైపు, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకే ఉర్దూను రెండో భాషగా ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ అమెర్ ఖాన్ తెలిపారు. తనను, మరో ఉపాధ్యాయుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, చాలాసేపు నేలపై కూర్చోబెట్టారని, దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఈ ఘటనను మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ) నేత అంజద్ ఉల్లా ఖాన్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ క్రమంగా ఆరెస్సెస్ ప్రయోగశాలగా మారుతోందని ఆయన ఆరోపించారు. ఈ దాడికి నిరసనగా సోమవారం నిజామాబాద్ జిల్లా బంద్‌కు పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఈ ఘటనతో జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# అమరావతి ఉద్రిక్తతలు: అంబటి రాంబాబుపై కేసు... బొత్స ఆగ్రహం

పర్యటన ఉద్రిక్తతలకు దారితీయడం తెలిసిందే. వివరాల్లోకి వెళితే, పెనుమక గ్రామానికి చెందిన మాణిక్యం అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైసీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అదేవిధంగా, పోలీసు అధికారి విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో తాడేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్ర బాబు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మరో కేసు పెట్టారు. మరోవైపు, తమ కార్ల అద్దాలను ధ్వంసం చేశారంటూ వైసీపీ నేత నారాయణ మూర్తి ఇచ్చిన ఫిర్యాదుతో టీడీపీ నేతలపైనా పోలీసులు కేసు నమోదు చేశారు.

### అసలేం జరిగింది?

బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న రైతుల ఆహ్వానం మేరకే తమ పార్టీ నేతలు, సీఆర్‌డీఏ రైతుల పరిరక్షణ కమిటీ సభ్యులు శనివారం ఉండవల్లి, పెనుమక గ్రామాల్లో పర్యటించారని వైసీపీ వర్గాలు తెలిపాయి. భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తున్న రైతులపై ఒత్తిడి తెస్తున్నారని, వారి పొలాల చుట్టూ మట్టి తవ్వేసి సాగు



చేసుకోకుండా అడ్డుకుంటున్నారని వైసీపీ ఆరోపించింది. ఈ క్రమంలోనే టీడీపీ కార్యకర్తలు తమ నేతలు, రైతులపై రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేశారని, పలు వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొంది. ఈ ఘర్షణలో పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నంలో కొంతమంది పోలీసు సిబ్బందికి కూడా గాయాలయ్యాయని ప్రతిపక్షం తెలిపింది.

### ప్రభుత్వంపై బొత్స ఫైర్

ఈ ఘటనపై శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆదివారం విశాఖపట్నంలో తీవ్రంగా స్పందించారు. వైసీపీ నేతలపై జరిగిన దాడిని ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మద్దతుతో కాకుండా పోలీసులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆయన ఆరోపించారు. “స్థానికుల ఆహ్వానం మేరకే మా పార్టీ ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు రైతుల కష్టాలు తెలుసుకునేందుకు పెనుమక వెళ్లారు. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియ. వారు వెళ్తుండగా టీడీపీ గూండాలు కాన్వాయ్‌ను అడ్డుకుని దాడి చేశారు. భూములు ఇవ్వని రైతులను వేధిస్తున్నారనే ఆరోపణల్లో నిజం ఉండబట్టే వారు ఈ దాడికి పాల్పడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి, జంగిల్ రాజ్ నడుస్తోంది” అని బొత్స విమర్శించారు.

# అమరావతిలో ప్రజల తిరుగుబాటుతో వైసీపీ తోక ముడిచింది: మంత్రి

శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కుట్రల ముసుగులో మరోసారి ప్రజలను మోసం చేయాలని ప్రయత్నించిన వైసీపీ నేతలను అమరావతి వాసులు గట్టిగా నిలదీసి వెనక్కి పంపారని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల పేరుతో నేరాలకు పాల్పడే వారిని ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని, ఈ విషయంలో ప్రభుత్వం, ప్రజలు ఒకే స్పష్టతతో ఉన్నారనడానికి అమరావతి ఘటనే నిదర్శనమని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల పాలనలో మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసిన వైసీపీ ప్రభుత్వం, ఏ ఒక్క ప్రాంతంలోనూ గుప్పెడు మట్టి కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. తమ విధ్వంసకర విధానాలతో అమరావతితో పాటు యావత్ రాష్ట్ర అభివృద్ధిని కుంటుపరిచారని తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ నాయకత్వం తన వైఖరి మార్చుకోలేదని, ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు రోజుకో కొత్త నాటకానికి తెరలేపుతోందని అన్నారు. ఏ అంశంపైనా స్థిరమైన వైఖరి లేకుండా కేవలం ప్రజలను మభ్యపెట్టడమే ఆ పార్టీ ఏకైక లక్ష్యంగా మారిందని దుయ్యబట్టారు. వైసీపీ ఇదే ధోరణిని కొనసాగిస్తే, ప్రజల్లో ఆ పార్టీకి మిగిలిన కొద్దిపాటి విశ్వాసం కూడా పూర్తిగా ఆవిరైపోతుందని మంత్రి గొట్టిపాటి హెచ్చరించారు. అమరావతిలో మహిళలు, రైతులు వ్యక్తం చేసిన నిరసన ప్రజల మనోభావాలకు అద్దం పట్టిందన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని, అలాంటి ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన తేల్చిచెప్పారు. ప్రజల ప్రయోజనాలే తమకు



ముఖ్యమని, ఆ దిశగానే ప్రభుత్వ పాలన సాగుతుందని మంత్రి వివరించారు.

# ఎస్ఎల్ బీసీ -- డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ‘ప్రజాపాలన--ప్రగతిపాలన’ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

### ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు.

### రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు

రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు. ?

### మూసీ ప్రక్షాళనే తమ జీవిత లక్ష్యం

మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారని, అందుకే దాన్ని శుద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి పథకాలను



అడ్డుకోవడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని, ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్షాళన ఆగదని స్పష్టంచేశారు. ఎస్సీ ఉపవర్గాల వర్గీకరణ, కులగణన వంటి చారిత్రక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా, ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనగల్లు మండల మహిళా సర్పంచులకు ఎంట్రీ పాసులు మంజూరు కాక నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజ్మీరా లక్ష్మణ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాసిన సీఎం

చేసుకోవాలని కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని, కేంద్రం అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల మార్కెట్ పరిస్థితుల కారణంగా మామిడి గుజ్జు (పల్ప్) ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయని చంద్రబాబు తన లేఖలో వివరించారు. దీని ప్రత్యక్ష ప్రభావంతో స్థానిక మార్కెట్లలో తోతాపురి మామిడి ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయని, దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సుమారు 7.03 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని రైతుల నుంచి సేకరించేందుకు రూ. 281 కోట్లు ఆర్థిక సహాయంగా మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు, మార్కెట్ ధరకు, గిట్టుబాటు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేలా ప్రత్యేకంగా ‘ధరల వ్యత్యాస చెల్లింపు పథకం’ (Price Deficiency Payment Scheme) అమలు చేయాలని సూచించారు.

# సౌదీలో ఘోర ప్రమాదం..

## హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది దుర్మరణం

సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై సౌదీ అరామ్కో సంస్థ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. రస్ తనూరా ప్రాంతం సౌదీ ఇంధన రంగానికి అత్యంత కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్స్‌లో ఒకటి ఇక్కడే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు నిలిచిపోయిన కార్యకలాపాలు శుక్రవారమే ఇక్కడ తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత

టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ‘ఇడుపు కాయితం’ అనే సినిమా టైటిల్‌పై జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ‘ఇడుపు కాయితం’ సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా కొందరు ఆంధ్ర నెటిజన్లు తెలంగాణ యాసను, ఈ పదాన్ని కించపరిచేలా ట్రోల్ చేస్తుండటం వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో కవిత స్పందిస్తూ, తెలంగాణ భాష, అస్తిత్వంపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్, బీజేపీ, చివరికి సొంత పార్టీ బీఆర్ఎస్ కూడా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. “రాష్ట్రంలో మరోసారి ఉద్యమకాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. అప్పుడు మనల్ని, మన భాషను ఎలా అయితే అవాకులు చెవాకులు పేలారో, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనమందరం ఈ విషయాన్ని గమనించుకోవాలి. నిన్నగాక మొన్న ‘ఇడుపు కాయితం’ అనే పేరుతో ఒక సినిమా వచ్చింది. ఈ పేరు అర్థం కావడం లేదంటూ కొందరు దానిపై ట్రోలింగ్ చేస్తున్నారు. తెలంగాణ యాసను అవమానించడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నా... ‘ఇడుపు కాయితం’ అంటే అర్థం తెలియకపోతే, వెళ్లి సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగండి. ఆయనకు ఆ పదం అర్థం బాగా తెలుసు, కచ్చితంగా వివరిస్తారు. మా భాషను, యాసను అవహేళన చేసినందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇంకోసారి ఇటువంటి వెకిలి ప్రయత్నాలు చేయకండి. ఒకరి భాషను ఒకరం, ఒకరి సంస్కృతిని ఒకరం గౌరవించుకుందాం. అందరం కలిసే ఉందాం. కానీ, తెలంగాణను అవమానిస్తాం, మా భాషను కించపరుస్తాం అంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ఈరోజు తెలంగాణ భాషను ఇంతగా కించపరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నోరు మెదపదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదు. ఇక బీజేపీ సంగతి సరేసరి. దేశంలోని సమస్యలు తప్ప, తెలంగాణ గురించి వారికి పట్టదు. బీఆర్ఎస్ పార్టీ కూడా మాట్లాడదు. ఎందుకంటే, అందులో ఓ గుంటనక్క ఉంది. ఆయన వ్యాపారాలన్నీ ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితోనే ముడిపడి ఉన్నాయి” అని ఆరోపించారు.

# అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు

కువైట్‌లోని అలీ అల్ సేలం ఎయిర్‌బేస్, బహ్రెయిన్‌లోని పోర్ట్ సల్మాన్‌లో ఉన్న అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్‌పై ఈ దాడులు జరిగినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) ధృవీకరించింది. ఒక రోజు క్రితం అమెరికా తమ భూభాగంలోని ఐదు ప్రాంతాలపై దాడులు జరిపిందని, దానికి ప్రతీకారంగానే ఈ చర్యలు తీసుకున్నామని ఇరాన్ స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడటంతో అమెరికా ప్రతీకార చర్యలు ప్రారంభించింది. ఈ దాడులు, ప్రతిదాడుల పరంపరతో ఇరు దేశాల మధ్య జూన్ 17న కుదిరిన 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా నీరుగారిపోయింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. కానీ, తాజా పరిణామాలతో శాంతి ప్రయత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ దాడులను కువైట్, బహ్రెయిన్ తీవ్రంగా ఖండించాయి. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశాయి. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్వరంతో స్పందించారు. ఇరాన్ కనుక ఒప్పందాలను ఉల్లంఘిస్తూ దాడులకు పాల్పడితే, ఆ దేశం “ఇకపై ఉనికిలో ఉండదు” అని తీవ్రంగా హెచ్చరించారు. ఇరాన్ విదేశాంగ శాఖ మాత్రం అమెరికాయే ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామని తేల్చి చెప్పింది. ఖతార్, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశాయి. ఈ దాడుల్లో అమెరికా సిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే, బహ్రెయిన్‌లో ఓ నివాస భవనం దెబ్బతినడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# సీషెల్స్ పర్యటనలో మోదీకి ఘన స్వాగతం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన ‘గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్’ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది. ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ఉన్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యటనలో భాగంగా ఆయన సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధానికి స్టేట్ హౌస్‌లో గౌరవ వందనం లభించింది. ఈ సందర్భంగా, ‘మేడ్ ఇన్ ఇండియా’ ఫాస్ట్ ప్యాట్రోల్ వెసెల్ (ఖీూఎ) పీఎస్ లెస్ప్వార్‌తో పాటు ఆరు అంబులెన్స్‌లు, 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు ప్రధాని మోదీ అందజేశారు. ఈ సహాయం సీషెల్స్ సముద్ర నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. అనంతరం ఇరు దేశాల నేతలు కలిసి సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన ‘కోకో డి మెర్’ మొక్కను నాటారు. కాగా, ప్రధాని మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు రావడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో ఆహార భద్రతకు చేసిన సేవలకు గాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఖీూూ) అత్యున్నత పురస్కారం ‘అగ్రికోలా మెడల్’ అందుకున్నారు. గతంలో 2018లో సియోల్ శాంతి బహుమతి, ఐక్యరాజ్యసమితి ‘ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్’ అవార్డులు కూడా ఆయనను వరించాయి.

# సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష

న్యూఢిల్లీ, జూన్ 26: కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ



ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్షకు దిగారు. నీట్ అవకతవకలకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలంటూ జూన్ 20 నుంచి కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరసనకు వాంగ్‌చుక్ మద్దతు ప్రకటించారు. అయితే, ఆయన దీక్షకు దిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ పోలీసులు జంతర్‌మంతర్ వద్ద శానిటేషన్ సౌకర్యాలు నిలిపివేశారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఆరోపించారు. నిరసన స్థలంలో తాగునీటి కనెక్షన్ కూడా లేదని, కనీస పారిశుధ్య సౌకర్యాలు కల్పించకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వాంగ్‌చుక్ వయసు, ఆరోగ్య సమస్యల గురించి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## పాత కల్లూరు పీహెచ్‌సీలో పల్స్ పోలియో కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**
**చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభం**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్ 33వ వార్డు పరిధిలోని పాత కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ, సమాజాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని, ఏ ఒక్క చిన్నారి కూడా ఈ అవకాశాన్ని వదులుకోకూడదని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు, తల్లులు తమ పిల్లలను తీసుకొచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని సన్మానించిన నంద్యాల ప్రముఖులు.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. పవిత్రమైన ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ మరియు ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్ బాషా సిద్ధికి, చాబోలు టిడిపి యువ నాయకులు అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ని సాదరంగా ఆహ్వానించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారిద్దరూ మంత్రి ఫరూక్ కి ఉమ్రా యాత్ర విజయవంతమైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు:నోడల్ ఆఫీసర్



మహానంది,పల్లె వెలుగు చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అని జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మహానంది మండలం గాజుల పల్లెలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చిన్నారులకు పల్స్‌పోలియో వేశారు. 5 ఏళ్లలోపు చిన్నారులందరూ పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ మల్లేశ్వరి, పీహెచ్ ఎన్ సీతారాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరులో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం వీక్షణ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భారత ప్రధాన మంత్రి గౌరవనీయులు నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా కల్లూరు అర్బన్-2 పరిధిలోని 194వ బూత్‌లో ఆదివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వీక్షించారు. కల్లూరు అర్బన్-2 భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బూత్ సభ్యులు, స్థానిక పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని మోదీ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి ప్రధాని పంచుకున్న విశేషాలు తమకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలు 'జై బీజేపీ', 'భారత్ మాతాకీ జై' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (అల్ మేవా), ఆంధ్రప్రదేశ్

**తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఉర్దూ ఉపాధ్యాయుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని భారత్ చంద్ర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉర్దూ ఉపాధ్యాయుడు ఆమిర్ (అమీర్)పై స్థానిక రాజకీయ నాయకులు, కార్యకర్తలు పాఠశాల తరగతి గదిలోనే దాడికి పాల్పడిన సంఘటనను ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్‌ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా ఖండిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోల ప్రకారం, విద్యార్థులు ఉండగానే తరగతి గదిలోకి చొరబడి ఉపాధ్యాయుడిని దుర్భాషలాడుతూ, శారీరకంగా దాడి చేయడం అత్యంత అమానుషమైనది, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైనది. ఒక ఉపాధ్యాయుడి గౌరవాన్ని అవమానించడం మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ పవిత్రతపై జరిగిన ప్రత్యక్ష దాడిగా మేము భావిస్తున్నాము.
భారత రాజ్యాంగం మైనారిటీ వర్గాలకు వారి భాష, సంస్కృతి మరియు విద్యాసంస్థలను పరిరక్షించుకునే హక్కులను స్పష్టంగా కల్పించింది. రాజ్యాంగంలోని అధికరణం 29 మైనారిటీల భాషా, సాంస్కృతిక హక్కులను రక్షిస్తుండగా, అధికరణం 30 వారికి విద్యాసంస్థలను స్థాపించి నిర్వహించే హక్కును కల్పించింది. అలాగే అధికరణాలు 14, 15 మరియు 21 ప్రతి పౌరుడికి సమానత్వం, వివక్షరహిత వైఖరి, గౌరవప్రదమైన జీవనం మరియు భద్రతను హామీ ఇస్తాయి. ఉర్దూ భారత రాజ్యాంగం గుర్తించిన భాషలలో ఒకటి. ఉర్దూ బోధనను లక్ష్యంగా చేసుకుని ఉపాధ్యాయుడిపై దాడి జరగడం మైనారిటీల భాషా, సాంస్కృతిక హక్కులపై దాడిగా పరిగణించాల్సిన అవసరం ఉంది. విద్యాసంస్థలు రాజకీయ హింసకు వేదికలు కాకూడదు. పాఠశాలలు విద్య, శాంతి, పరస్పర గౌరవం మరియు రాజ్యాంగ విలువలను పెంపొందించే పవిత్రమైన ప్రదేశాలుగా ఉండాలి.

**మా డిమాండ్లు:**

1. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , విద్యాశాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఈ ఘటనలో పాల్గొన్న వారందరిపై దాడి, అక్రమ ప్రవేశం, బెదిరింపులు మరియు ఇతర సంబంధిత నేరాల కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.
2. ఈ ఘటనపై నిష్పాక్షికమైన, కాలపరిమితి గల విచారణ జరిపి, దోషులను చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలి. 3. ఈ సంఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ హైకోర్టు స్వయంస్ఫూర్తితో (సుమోటో) ఈ వ్యవహారాన్ని విచారణకు స్వీకరించి, ఉపాధ్యాయుల భద్రత, విద్యాసంస్థల గౌరవం మరియు రాజ్యాంగబద్ధమైన మైనారిటీ హక్కులను పరిరక్షించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ దాడికి గురైన ఉపాధ్యాయుడికి, పాఠశాల సిబ్బందికి మరియు మైనారిటీ సమాజానికి మా సంఘం సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తోంది. ఇలాంటి ఘటనలు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తాయి. ప్రజాస్వామ్య, లౌకిక మరియు రాజ్యాంగ విలువలను విశ్వసించే ప్రతి ఒక్కరూ ఇలాంటి అసహన రాజకీయాలను ఖండించాలని మేము పిలుపునిస్తున్నాము. విద్యాసంస్థలను రాజకీయ హింస నుండి కాపాడటం ప్రతి ప్రభుత్వానికీ రాజ్యాంగబద్ధమైన బాధ్యత. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాము.

## సిమెంట్ రోడ్లను ప్రారంభించిన ఎ మైల్యే బుడ్డా

బండిఆత్మకూరు పల్లెవెలుగు జూన్ 28: బండి




ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో నిర్మించిన సిమెంటు రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. గ్రామంలో ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి గంగమ్మ గుడి వరకు, ఎస్ సి,,బీసీ కాలనీలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రారంభోత్సవ నిర్మాణానికి విచ్చేసిన ఎమ్మెల్యే బుడ్డాకు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు.

**బిఎల్ ఏలతో సమావేశం**

సీసీ రోడ్ల ప్రారంభోత్సవం అనంతరం గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం లో నిర్వహించిన బూతు లెవెల్ ఏజెంట్ల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10 గ్రామాలకు సంబంధించిన బూతు లెవెల్ ఏజెంట్ల పనితీరు పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా సమాచారం. సర్ కార్యక్రమంలో బూతు లెవెల్ ఏజెంట్లు అందరూ చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బుడ్డా**

అంతర్జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా పార్నపల్లి గ్రామంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్



రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్న పిల్లలకు ఎమ్మెల్యే పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు భావన రెడ్డి,సబిత తో పాటు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రణాళికా రహిత నిర్మాణాలే ముంపునకు కారణం

**మున్సిపల్ చట్టాల ఉల్లంఘన వల్లే నగరానికి ఈ దుస్థితి**

**ప్రజా సంఘాలు, ?పర్యావరణ కార్యకర్తలతో ?ప్రభుత్వం చర్చించాలి :?అర్బన్ పాలసీ నిపుణులు ?డాక్టర్ దొంతి నరసింహారెడ్డి**

**హెచ్‌సీఎఫ్, యూడీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో చర్చా గోష్టి**




హైదరాబాద్ నగరంలో సంభవిస్తున్న వరద ముంపునకు ప్రకృతి వైపరీత్యం కంటే పాలకుల, అధికారుల ప్రణాళికా లోపమే ప్రధాన కారణమనీ, మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా ప్రణాళిక రహితంగా నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం వల్లనే, వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడి వరద ముంపునకు దారితీస్తున్నాయని అర్బన్ పాలసీ నిపుణులు డాక్టర్ దొంతి నరసింహారెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం(హెచ్‌సీఎఫ్), అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం(యూడీఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో 'హైదరాబాద్‌లో వరద నీటి కష్టాలు-ప్రభుత్వ సన్నద్ధత' అనే అంశంపై చర్చా గోష్టి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెట్రో రైల్ పిల్లర్ల మధ్య చేపట్టిన నిర్మాణాలు వరదకు కారణం అవుతున్నాయనీ, రోడ్లు, ఫ్లైఓవర్లు కాల్వల్లాగా మారిపోవడానికి కారణం సరైన డ్రయినేజీ వ్యవస్థ లేకపోవడమేనన్నారు. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద తగిన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమైందని, వాటర్ షెడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేవలం అధికారులతో సమీక్షలు జరిపితే సరిపోదని, క్షేత్రస్థాయిలో పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు, సంక్షేమ సంఘాలతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణంలో వస్తున్న మార్పులు, భవిష్యత్తులో 'హీట్ ఐలాండ్' పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల విధ్వంసం ఆపాలి: డాక్టర్ లుబ్నా సర్వత్
ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ లుబ్నా సర్వత్ మాట్లాడుతూ.. బంజారాహిల్స్‌లోని వరద నీరు.. పల్లానికి ప్రవహించి ఏనుగుల కుంటలో చేరేవని, ప్రస్తుతం అక్కడ పార్కు నిర్మించడం వల్ల ఆ నీళ్ళు రోడ్లు, ఇండ్లు, అపార్టుమెంట్లలోకి వస్తున్నాయని విమర్శించారు. హైడ్రా కేవలం చెరువుల సుందరీకరణకు ఇస్తున్న ప్రాధాన్యత చెరువుల విస్తీర్ణం, లోతులకు ఇవ్వటం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోడి చెరువు కబ్జా భూమిలో ఆవులను మేపుతున్నానని, కబ్జాను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ప్రతి డబుల్ బెడ్‌రూమ్ అపార్టుమెంట్ల నిర్మాణం వద్ద తప్పనిసరిగా ఒక ఇంకుడు గుంత నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వానిది బాధ్యతారాహిత్యం: ఎం.శ్రీనివాస్
అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. జూన్ 9న కురిసిన వర్షానికి అనేక చెట్లు కూలాయని, విద్యుత్ తీగలు తెగిపడ్డాయని, స్టీల్ బ్రిడ్జి పైన నీళ్లు నిలిచాయని, ఇది హైదరాబాద్ వాస్తవ పరిస్థితిని బట్టబయలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరదల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ఇప్పటికీ నష్టపరిహారం ఇవ్వలేదని, ఇది ప్రభుత్వ బాధ్యతారహిత్యానికి నిదర్శనమని అన్నారు. నిమ్స్ వద్ద రోడ్డు పైనున్న చిన్న గుడి రాకపోకలకు తీవ్ర ఆటంకంగా ఉన్నదని, రోడ్డు పక్కన ఉన్న గుడులు, మసీదులు, చర్చిలను పక్కనే ఉన్న స్థలాలకు మార్చి ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు హైడ్రా కృషి చేయాలని సూచించారు. ఈ చర్చా గోష్టికి హెచ్‌సీఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షులు మల్లం రమేష్ వేదికపై ఆహ్వానించారు. హెచ్‌సీఎఫ్ నగర నాయకులు పి.శ్రీనివాసరావు, రాజమౌళి, డి.సైదులు, సంగీత, శ్వేత, కె.రమేష్, సుకుమార్, గోపాల్, నాగేష్, శంకరయ్య, రింగ్ సైజులు, మోహన్, ఆర్ఈ బాబు, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు చిన్నారుల బంగారు భవితకు.

**- 0-5 సంవత్సరాలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి. - 29, 30 తేదీల్లో మాప్-అప్ ద్వారా మిగిలిపోయిన పిల్లలందరికీ పోలియో టీకాలు.**

**● బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పోలియో కౌంటర్లు. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రెండు పోలియో చుక్కలు చిన్నారుల బంగారు భవితకు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పిలుపునిచ్చారు. ఆదివారం మూలసాగరంలోని ఎంఎస్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పిడి వెంకట దాసు, జిల్లా పల్స్ పోలియో నోడల్ ఆఫీసర్ రమేష్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సుదర్శన్ బాబు, ప్రోగ్రామ్ అధికారులు శారద బాయ్, లక్ష్మీ ప్రసన్న, డా.ఎన్టీఆర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రూపేంద్రనాథ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశంగా ఉన్నప్పటికీ చుట్టుపక్కల దేశాల్లో అక్కడక్కడ పోలియో కేసులు నమోదవ్వడం వల్ల వాటి నుండి పిల్లలను రక్షించడానికి సంవత్సరానికి రెండు సార్లు జూన్, డిసెంబర్‌లో ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. అందుకు గాను 0-5 సంవత్సరాలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. జిల్లాలో 2 లక్షల 38 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందజేసేందుకు గాను 1320 చోట్ల పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రయాణాల్లో ఉన్న







చిన్నారుల కోసం బస్ స్టేషన్స్, రైల్వే స్టేషన్స్ దగ్గర కూడా పోలియో చుక్కల కేంద్రాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జ్వరం, జలుబు, విరేచనాలు ఉన్న పిల్లలకు కూడా ఈ టీకాలు వేయించవచ్చని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా, బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారత్‌ను కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలి అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అత్యవసర పరిస్థితుల్లో పోలియో కేంద్రాలకు వెళ్లలేని వారి కోసం ఈ నెల 29, 30 తేదీల్లో మాప్-అప్ కార్యక్రమం ద్వారా మిగిలిపోయిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వైద్య సిబ్బంది ద్వారా ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు అందజేయడం జరుగుతోందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ, పంచాయతీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా అంతటా చిన్నారులకు అందజేయడం జరుగుతోందన్నారు.

# ‘ఎస్ఐఆర్’పై అపోహలు వీడాలి..!

**● అర్హులైన ఓట్లను ఎట్టిపరిస్థితుల్లోనూ తొలగించరు ● కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ – సర్) ప్రక్రియపై అపోహలు వీడి, ఎస్ఐఆర్‌ను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని ఓటర్లకు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా ఎట్టిపరిస్థితుల్లోనూ తొలగించబడదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం పద్మావతి స్కూల్‌లోని 236వ పోలింగ్ బూత్, టి.జి. వెంకటేష్ ప్రైమరీ ఉర్దూ స్కూల్‌లోని 246వ బూత్, దబ్రా వీధిలోని 149వ పోలింగ్ బూత్‌ల పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఈఆర్వో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు ఓటర్లు, రాజకీయ పార్టీల బిఎల్ఏలు సహకరించాలని కోరారు. ‘ఎస్ఐఆర్’ను దశల వారీగా కాకుండా ఒకే దఫాలో పూర్తి చేసేందుకు ఓటర్లు అవసరమైన సమగ్ర వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఏదైనా ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా 2002 సంవత్సరంలో ఓటు నమోదై ఉంటే ఆ వివరాలు, లేకపోతే తల్లిదండ్రులు లేదా అవ్వ, తాత, నాన్నమ్మ, జేజినాన్నలలో ఎవరిదైనా ఓటు ఏ రాష్ట్రం, నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లో ఉందో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు, ఓటర్ల గుర్తింపు తదితర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసేందుకు బిఎల్వోలకు తోడుగా బిఎల్ఏలు క్షేత్రస్థాయిలోకి వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మంజూర్ బాషా, వాజిద్, మన్సూర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**● ఐదేళ్ళలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి ● రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌లలో పోలియో బూత్‌లు ● కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కొత్తపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిత్తారి వీధిలో ఏర్పాటు చేసిన పోలియో బూత్ వద్ద చిన్నారులకు కమిషనర్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఐదేళ్ళలోపు ఉన్న 82,964 మంది చిన్నారులకు పోలియో చుక్కలు




వేయడానికి 229 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వైద్యరోగ్య, మున్సిపల్, ఐసిడియస్ శాఖల నుండి సుమారు 2300 మంది సిబ్బందితో పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్ లాంటి ప్రధాన ప్రాంతాల్లో ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకుని చిన్నారులకు ఇంటి వద్దకే



ప్రత్యేక బృందాలు వచ్చి చుక్కలు వేస్తారని, ఎవరైన చుక్కలు వేయించుకుండా ఉంటే సమీప పోలియో బూత్ వద్దకు వెళ్ళాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, మెడికల్ ఆఫీసర్ భార్గవ్, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా



గడివేముల మండలంలో అన్ని గ్రామాలలో మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు .మండలంలో దాదాపు 30 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగినది ఇందులో 4226 మంది పుట్టిన బిడ్డనుంచి మొదలుకొని 5.ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి బిడ్డకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించే విధంగా ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దాదాపు మండలంలో ఇప్పటికే ఏర్పాటుచేసిన కేంద్రాలలో జిల్లా మలేరియా ఆరోగ్య అధికారి డాక్టర్ చంద్రశేఖర్ కొన్ని కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన చిన్న బిడ్డను మొదలుకొని ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి చిన్నారికి ఈ పల్స్ పోలియో చుక్కలు వేయడం వలన వారికి అంగవైకల్యం వంటివి ప్రమాదాలు సోకే విధంగా కారణం ఉన్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమము విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశాల మేరకు గడివేముల మండలంలోని అన్ని కేంద్రాలను పరిశీలించడం జరిగినది మండలంలో ఇప్పటికే దాదాపు 4226 చిన్నారుల గాను4133 చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగినది, అంటే దాదాపు మండలంలో 97.9 శాతము చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గడివేముల వైద్య అధికారిని డాక్టర్ జబీన్ మేడం, సూపర్వైజర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు పాల్గొని విజయవంతం గా నిర్వహించారు..

## నేడు కర్నూలు నగరపాలకలో (పిజిఆర్‌యస్) ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హ్ట్ట్ప్స్://వీవవఎశీయిఎ.ఖజూ.గ్రశీఁ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## ఓటర్ జాబితా వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించారు.

**● ఆదోని మండలంలో ఓటర్ వెరిఫికేషన్‌పై నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం ● తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**



ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని మండలంలో ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు గ్రామ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్‌లతో సమావేశమై ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించే విధానంపై పలు సూచనలు చేశారు. ప్రతి అర్హులైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా, ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా గ్రామాల వారీగా సమన్వయంతో పనిచేస్తూ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ శ్రేణులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉమాపతి నాయుడు, పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు



జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు.

**పిల్లలకు పోలియో చుక్కలు వేసిన రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప**







ఆదోని (పల్లె వెలుగు): రాష్ట్రంలో పోలియో చుక్క సందర్భంగా ప్రతి గ్రామ పరిధిలో మండల పరిధిలో జిల్లా పరిధిలో రాష్ట్ర మొత్తం ఐదు సంవత్సరం లోపల ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి పిల్లలను అంగవికలకు గురికాకుండా ప్రతి సంవత్సరం రెండు సార్లు పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అందులో భాగంగా రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామంలో ఎంపీపీ స్కూల్ కి వెళ్లి ఆశ వర్కర్లు మెడికల్ స్టాఫ్ వర్కర్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో చుక్క ప్రతి ఐదు సంవత్సరం లోపల ఉన్న పిల్లలకు వేసి పిల్లలను అంగవైకల్యానికి గురికాకుండా కాపాడడం ప్రతి ఒక్క భారతీయ పౌరుడి హక్కు ఇది ప్రజలకు తెలియజేయాలి ఐదు సంవత్సరం లోపల ఉన్న పిల్లల పోలియో చుక్క అవగాహన తెలిపి పిల్లలకు వేయాలని తెలిపారు అంతేకాకుండా ఐదు సంవత్సరాలు లోపల ఉన్న పిల్లలు అంగన్వాడి స్కూల్ కి పంపించి అక్కడ పెడుతున్న పౌష్టికాహారం తినిపించాలి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పిల్లల భావితరాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది దీన్ని అందరూ సద్వినియోగం తీసుకోవాలని తెలిపారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా...

**ఆర్ ఆర్ లేబర్ కాలనీ ముఖద్వారం వద్ద నూతన వంతెన నిర్మించాలి.**

**సిపిఎం నాయకులు ఆదోని.**






ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ ముఖద్వారం వద్ద నూతన వంతెన నిర్మించాలని సిపిఎం పార్టీ బృందం వంకను పరిశీలించిన అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, నాయకులు నాగరాజు, కృష్ణమూర్తి, వీరేష్, శ్రీనివాసులు,నాగరాజు,సతీష్, తదితరులు దీక్షను సందర్శించి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి వీరేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం ఉద్దేశించి వీరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు దాదాపు 7 రోజుల నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం చాలా దుర్మార్గమని వారు తెలిపారు. ఆర్ ఆర్ లేబర్ కాలనీ ముఖద్వారం వద్ద బ్రిడ్జి లేకపోవడంతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని వారు తెలిపారు. కాలిన వైపు వెళుతున్న ప్రజలు, హైస్కూల్ విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, గత వారం రోజుల క్రితం లారి వంకలో పడి పోవడం జరిగిందని వారు గుర్తు చేశారు.. ఇప్పటికైనా సంబంధం అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలలో సిపిఎం పార్టీగా భాగస్వామ్యం అయ్యి ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని వారు

## పోలియో రహిత భవిష్యత్తు కోసం రెండు చుక్కలు.

**నారాయణపురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం.**

**కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**





ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని మండలం నారాయణపురం గ్రామంలో ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ "ప్రతి చిన్నారి పోలియో రహిత భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని" పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ.

**అనుమానితులు, నేర చరిత్ర గలవారు,రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు.**







పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంతరణ,శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నియంతరణ లక్ష్యంగా మరియు ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు ఆపరేషన్ వజ్రపహార లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిద పోలీసు స్టేషన్ ల పరిదులలో పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్ లకు జరిమాన విధించడంతోపాటు అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా కొరకు, ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మరియు ప్రతి చోట పోలీసుల నిఘా ఉంటుందని సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని, మరియు నిషేధిత వస్తువుల రవాణా మాదకద్రవ్యాల నియంత్రణ లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు.

అనుమానాస్పద వ్యక్తులు,మరియు నేర చరిత్ర గలవారు,అక్రమ మద్యం మరియు గంజాయి కేసుల్లో గతంలో నిందితులుగా ఉన్నవారు, అలాగే రౌడీ–షీటర్ల నివాసాలలో ఈ తనిఖీలు చేపట్టాము.మరియు వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు,అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్–ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కల్పించారు.ముఖ్యంగా మహిళల భద్రతకు ఉపయోగించవలసిన టోల్–ఫ్రీ నంబర్ల గురించి అనగా బాల్య వివాహాలకు సంబంధించి 1098 నంబర్‌కు, సైబర్ నేరాలకు సంబంధించి 1930 నంబర్‌కు, అలాగే అత్యవసర సహాయం కోసం 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది.

## జూన్ 29న ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో జూన్ 29వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని, అలాగే ఎవవనెశీయిఎ.ఖజా.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.



## గాజులపల్లెలో మౌలాలి స్వామి జార్తుల వేడుకలు







మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లెలో మౌలాలి స్వామి జార్తుల వేడుకలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. మొహరం ముగిసిన మూడు రోజుల తర్వాత ఈ వేడుకలను నిర్వహించడం ఆ గ్రామంలో ఆనవాయితీ. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు (ఫాతేహాలు) నిర్వహించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

**అల్లర్లు జరగకుండా విధులు నిర్వహించండి:సీఐ**

అల్లరిమూకలు ఎక్కడైనా అల్లరి చేయకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని నంద్యాల వన్టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి గాజులపల్లెలో జార్తుల సందర్భంగా వచ్చిన సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఆదివారం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు ఈ వేడుక జరుగుతుంది కాబట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యం



మహానంది, పల్లె వెలుగు నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యంగా అధునాతన యంత్ర పరికరాలను అమర్చడం జరిగిందని విద్యుత్ శాఖ ఎస్ ఈ సుధాకర్ బాబు పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని విద్యుత్ కేంద్రంలో ఆదివారం మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 5ఎమ్ వి ఐగా ఉన్న పరికరం స్థానంలో రూ.1.15 కోట్ల విలువైన 8 ఎం వి ఐ పరికరాన్ని అమర్చారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పెరుగుతున్న అవసరాల దృష్ట్యా లో వోల్టేజీ తగ్గించి హై వోల్టేజీ కలిగిన యంత్రాలను అమర్చడం జరిగిందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉల్లి మధు పూజలు చేసి యంత్రాన్ని ప్రారంభించారు. ఆయన వెంట ఈ ఈ ఆపరేషన్ శ్రీనివాసులు రెడ్డి, ఈఈ ఎంఆర్ టి ఎన్. శ్రీరాములు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గండేపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం మరియు పల్స్ పోలియో కార్యక్రమాలు

గండేపల్లి, జూన్ 28 ( పల్లె వెలుగు, దినపత్రిక) :- కాకినాడ జిల్లా గండేపల్లి



గ్రామంలోని వేలంపేట రామాలయంలో కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి పైగా గ్రామస్థులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కిరణ్ కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్రచికిత్సలు అందజేస్తామని వైద్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదే రోజున గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు ఇంటింటికీ తిరిగి చిన్నారులకు చుక్కలు వేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో పైల వెంకన్న, ఆళ్ల సత్తిబాబు, చిటికెల కన్నబాబు, నాళం వీరబాబు, ముంగర విష్ణుమూర్తి, ఉండవిల్లి రాధాకృష్ణతో పాటు కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఒకే రోజు రెండు సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు

## పోలియో రహిత సమాజం అందరి లక్ష్యం - మందాల గంగ సూర్యనారాయణ



చొల్లంగిపేట, జూన్ 28 ( పల్లె వెలుగు, దినపత్రిక) :- కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగిపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మందాల గంగ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించి, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు వయసు కలిగిన ప్రతి చిన్నారికి నిర్లక్ష్యం చేయకుండా పోలియో చుక్కలు వేయించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం మల్లాడి కామేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు ధోనం శేషుకుమారి, గంజా విజయకుమారి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా చదలవాడ రాజేష్ జన్మదిన వేడుకలు



నెల్లూరు, జూన్ 28 ( పల్లె వెలుగు) :- చదలవాడ రాజేష్ జన్మదిన వేడుకలను ఆదివారం విశ్వభారతి పాఠశాల నందు పిల్లల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శిష్యులు, ప్రజా సంఘ నాయకులు, సహోద్యోగులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వారి కోరిక మేరకు ఇష్టమైన భోజనాన్ని అందించారు. సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమంలో వన్నం కుమార్, బాంపెమ్ పెంచలస్వామి, మద్దలి కుమార్, కోళ్లకాడి పెంచలస్వామి, అడ్వకేట్స్ పి మనోహర్, హేమ స్వరూప్, డి సాయికుమార్, మల్లికార్జున రావు, హరీష్ రెడ్డి, జనసేన నాయకురాలు కృష్ణ పెన్నా రీజినల్ కోఆర్డినేటర్ నాగరత్నమ్మ యాదవ్, జనసేన కార్యకర్త హరీష్ తదితరులు పాల్గొన్నారు. చదలవాడ రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన వారందరికీ నిర్వాహకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

## యానాం బీచ్ రోడ్డుపై యువకుల మితిమీరిన అతివేగంతో డ్రైవింగ్

యానాం, జూన్ 28 ( పల్లె వెలుగు) :- యానాం బీచ్ రోడ్డుపై యువకులు ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు. సాయంత్రం వేళల్లో విహారానికి వచ్చే కుటుంబాలు, చిన్నారులు, వృద్ధులు ఈ వాహనాల వేగం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రద్దీగా ఉండే సమయాల్లో ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ అతివేగంగా దూసుకెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా పాదచారులు ప్రాణ భయాందోళనకు గురవుతున్నారని, వాహనదారులు కచ్చితంగా వేగ నియంత్రణ పాటిస్తూ హెల్మెట్లు ధరించాలని ప్రజలు కోరుతున్నారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇతరుల భద్రతను కాపాడాలని పెద్దలు సూచిస్తున్నారు. యానాం బీచ్ రోడ్డుపై ట్రాఫిక్ పోలీసులు తరచూ తనిఖీలు నిర్వహించి, అతివేగంగా వెళ్లే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ సూచికలు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణను బలోపేతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## రాజపూడిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



రాజపూడి, జూన్ 28 ( పల్లె వెలుగు దినపత్రిక) :- కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గంపేట శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారానే పోలియో రహిత దేశాన్ని నిర్మించగలమని, తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సేవలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, రాజపూడి సొసైటీ ఛైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, మాజీ సర్పంచ్ భూసాల విష్ణు, గనిశెట్టి సన్యాసిరావు, వైద్యాధికారి డాక్టర్ పూజ, మంచాల హేమాద్రి ప్రసాద్, బత్తుల స్వామి, చిదిరి శివ, కిలాని శివాజీ, కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శెట్టిబలిజల అణచివేతపై రౌండ్ టేబుల్ సమావేశం



రాజమండ్రి, జూన్ 28 ( పల్లె వెలుగు దినపత్రిక) :- రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని, అక్రమ కేసులతో బీసీలను అణచివేస్తున్నారని వైసిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలోని శ్రీ గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అధ్యక్షతన శెట్టిబలిజ సంఘీయుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వైసిపి నాయకుడు పీతారామకృష్ణపై పీడీ చట్టం ప్రయోగించడాన్ని ఈ సమావేశంలో తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, ఓటు బ్యాంకుగా ఉన్న శెట్టిబలిజలను అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. మార్గాని నాగేశ్వరావు మాట్లాడుతూ, బీసీల ఎదుగుదలను అడ్డుకునేందుకు చంద్రబాబు నాయుడు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వాసంశెట్టి గంగాధర్ రావు, కోడి ప్రవీణ్, ఇళ్లా భాస్కరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపులు తగవని స్పష్టం చేశారు. మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, పీతారామకృష్ణపై పెట్టిన పీడీ చట్టాన్ని హైకోర్టులో సవాల్ చేస్తామని, బాధితుడికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సమావేశంలో శెట్టిబలిజ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 30న విజయవాడలో రైతు మహాధర్నాకు భారీగా తరలి రండి - తాటిపాక మధు



కాకినాడ, జూన్ 28 ( పల్లె వెలుగు దినపత్రిక) :- రాష్ట్రవ్యాప్తంగా రైతులు, కౌలు రైతుల సమస్యలపై ఈనెల 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. కాకినాడ గ్రామీణ, ఉప్పాడ కొత్తపల్లి మండలాల్లోని సర్పవరం, పండూరు, తమ్మవరం, కొమరగిరి గ్రామాల్లో పర్యటించిన ఆయన రైతులకు కరపత్రాలను అందజేశారు. కొమరగిరిలోని సర్వే నంబర్లు 121, 122 పరిధిలోని 20 ఎకరాల భూమిని దేవుడి పేరుతో కబ్జా చేసేందుకు పిఠాపురం ఎమ్మెల్యే అనుచరులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై తక్షణమే స్పందించకపోతే భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా రైతులపై సవతి ప్రేమ చూపిస్తోందని మధు మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ రైతుల భూ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, పిఠాపురం నియోజకవర్గ కార్యదర్శి సాకా రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, రైతులు కేసపోయిన గోవిందు, గొల్లపల్లి సత్యనారాయణ, గొల్లపల్లి కృష్ణ, సిహెచ్ లక్ష్మణ్ రెడ్డి, చింత అప్పయమ్మ పాల్గొన్నారు

## సూర్యాపేట మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నూతన నిధులు మంజూరు చేయాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ప్రతినిధులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ సేకరించిన వివరాల ప్రకారం, మార్కెట్‌లో రైతులు, వ్యాపారులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రిని ఆహ్వానించారు

## పల్స్ పోలియో విజయవంతం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28 : బండి ఆత్మకూరు మండలంలో ఆదివారం నాడు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3654 మంది పిల్లలు ఉండగా వారిలో 342 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. 94 శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారి దినేష్ బాబు పేర్కొన్నారు. మహిళా వైద్యాధికారి హేమంతా సమీరా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషిచేసిన ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది ఆరోగ్య సిబ్బంది కి వైద్యాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సున్నా నుండి ఐదు సంవత్సరంలోపు వయసు కలిగిన పిల్లలకు అందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారులు సబితా భావన రెడ్డి పేర్కొన్నారు. ఏ కోడూరు గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3006 మంది పిల్లలకు 98 శాతం పోలియో చుక్కలను వేయడం జరిగింది. మిగిలిన పిల్లలకు రేపు మరునాడు ఇంటింటా సర్వే నిర్వహించి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని వైద్యాధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లక్ష్మీదేవి సూపర్వైజర్ రవికుమార్ ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి, ఆశ వర్కర్లు తో పాటు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం.... డాక్టర్ నాగశ్రీజా రెడ్డి.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. డాక్టర్ నాగశ్రీజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 94% చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆలమూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులు 3,206 ఉండగా 3,008 చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మిగిలిన వారికి వారి ఇంటి దగ్గరికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి.





రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని మాచినేనిపల్లి గ్రామంలో ఆదివారం నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాచినేని పల్లి గ్రామానికి చెందిన గోడౌన్ మందపాటి గోపాల్ నూతన స్వగృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి కి పూలమాలలతో స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందజేశారు. నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి అక్కడికి వచ్చిన నాయకులు కార్యకర్తలను పేరుపేరునా మాజీ ఎమ్మెల్యే పలకరించి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం సచివా లయం 72 లో ఏర్పాటు చేసిన పోలియో బూతు వద్ద చిన్నారులకు కల్లూరు అర్బన్ టు బిజెపి మండల సెక్రటరీ బి శివలింగం పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 - 5 సంవత్సరాల లోపు చిన్నపిల్లల అందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు పోలియో చుక్క లు వేయించడం మన బాధ్యత అన్నారు .రెండు చుక్కలు నిండు జీవితానికి బంగారు భవిష్యత్తు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకనూరులో బాలుడు అదృశ్యం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28: బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాకనూరు గ్రామంలో చెవిటి నాగచరణ్(9) అనే బాలుడు అదృశ్యమయ్యాడు. ఆదివారం ఉదయం ఆడుకోవడానికి బయటికి వెళ్లిన నాగ చరణ్ రాత్రి వరకు ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో పడిపోయారు. ఈ విషయంపై నావచరణ్ తల్లి ఈశ్వరమ్మ ఆదివారం రాత్రి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో 9 ఏళ్ల బాలుడు కనిపించకుండా పోవడంతో గ్రామ ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతూ ఉంది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పలివెల వీరబాబు



సీతానగరం, జూన్ 28 ( పల్లె వెలుగుదినపత్రిక) :- తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన కందికట్ల రత్నరాజు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు పలివెల వీరబాబు ఆర్థిక భరోసా కల్పించారు. విషయం తెలుసుకున్న పలివెల వీరబాబు స్వయంగా మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని భార్య కందికట్ల బేబీకి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి, బాధిత కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు తన వంతు సహకారం అందించానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# మందపల్లి శనేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం

విజయనగరం, జూన్ 28 ( పల్లె వెలుగు, దినపత్రిక) :- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశం ఆదివారం విజయనగరం కోటలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మరియు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అంశాలపై చర్చించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు జరుగుతున్న నిర్మాణ పనులు, ఆలయంలో కొత్తగా ప్రవేశపెట్టిన పూజా కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాల మెరుగుదలపై చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు వెల్లడించారు



## చింతపల్లి లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



పెదపూడి / చింతపల్లి, జూన్ 28( పల్లె వెలుగు గ్రామ ఆరోగ్య కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా నిర్వహించిన పల్స్ పోలియో కా ం ్ య ( క ్ వ ు ం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీటీసీ సుందరపల్లి సుధాకర్ పాల్గొని, చిన్నారులకు పోలియో చుక్కలను స్వయంగా వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. పోలియో రహిత సమాజ నిర్మాణం మనందరి లక్ష్యం కావాలి. ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యం" అని ఉద్ఘాటించారు. దేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చడంలో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.?ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి నిర్ణీత సమయంలో పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం - ఎమ్మెల్యే బండారు




కొత్తపేట, జూన్ 28 ( పల్లె వెలుగు దినపత్రిక) :- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కోసం పాటుపడుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట మండలానికి చెందిన 77 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన రూ.44 లక్షల 82 వేల విలువైన చెక్కులు మరియు 4 ఎల్వోసీలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్న ఎన్డీయే ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ప్రజల అవసరాల పట్ల ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం పురోగమిస్తోందని చెప్పారు. మిగిలిన మూడు మండలాల లబ్ధిదారులకు రానున్న సోమ, మంగళ, బుధవారాల్లో చెక్కులు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు

# ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమాం



రంపచోడవరం, జూన్ 28( పల్లె వెలుగు దినపత్రిక) ఒక్కో చిన్నారికి రెండు చుక్కలు... భవిష్యత్తుకు భరోసా!" అనే నినాదంతో, మన దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకం. ఈ కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వయంగా తన చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించేందుకు ఈ రెండు చుక్కలు ప్రాణాధారమని పేర్కొన్నారు. దేశం పోలియో రహితంగా మారినప్పటికీ, పొరుగు దేశాల నుండి వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున, ఏ ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల మందు వేయించుకోకుండా మిగిలిపోకూడ దని ఆయన స్పష్టం చేశారు.0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి.మీ సమీపంలోని ప్రభుత్వ పోలియో బూత్‌లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.గతంలో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి డ్రైవ్‌లోనూ తప్పనిసరిగా వేయించాలి. ఇది పిల్లలకు అదనపు రోగనిరోధక శక్తిని ఇస్తుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తల్లిదండ్రుల పాత్రే అత్యంత ముఖ్యమని, ఎటువంటి అపోహలకు తావులేకుండా తమ పిల్లలను బూత్‌లకు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మరియు అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి చుక్కలు వేయించే ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని, వారికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు."మన బాధ్యత -- మన పిల్లల ఆరోగ్యం" అనే లక్ష్యంతో, సమాజంలోని ప్రతి బిడ్డను పోలియో రహితంగా పెంచుదాం. మీ సమీపంలోని పోలియో బూత్‌కు వెళ్లి, మీ చిన్నారులకు రక్షణ కవచాన్ని అందించండి.

# అనకాపల్లి ఘనంగా పీవీ నరసింహారావు 105వ జయంతి వేడుకలు



అనకాపల్లి, జూన్ 28 ( పల్లె వెలుగు దినపత్రిక): భారత మాజీ ప్రధాని, అపర చాణక్యుడు, బహుభాషా కోవిదుడు స్వర్గీయ పీవీ నరసింహారావు 105వ జయంతి వేడుకలను అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి బ్రాహ్మణ సంఘం సెక్రటరీ విశ్వనాథం అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న క్లిష్ట సమయంలో పీవీ నరసింహారావు ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. తనదైన అపర మేధస్సుతో ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు నేడు దేశం అభివృద్ధిపథంలో దూసుకుపోవడానికి పునాదులుగా నిలిచాయని కొనియాడారు. కేవలం ఆర్థిక రంగంలోనే కాకుండా, రాజకీయ అనిశ్చితి ఉన్న ఆ కాలంలో ఐదేళ్ల పాటు సుస్థిర ప్రభుత్వాన్ని నడిపి, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకుపోతూ ఆయన అందించిన పాలన దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, మన తెలుగు నేలముద్దుబిడ్డ, గొప్ప ఆర్థికవేత్త అయిన పీవీ నరసింహారావు సేవలను గుర్తించా లని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించాలని, తద్వారా భావి తరాలకు ఆయన అందించిన సేవలను చాటి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో పీవీ నరసింహారావు గారికి జోహార్లు పలుకుతూ నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం ఉప కార్యదర్శి పేరూరి భోగలింగం, సన్నది పాండురంగారావు, టి. శ్యామ్ కుమార్, కే. ఫణి కుమార్, మునగపాక సోమశేఖర్, కసింకోట ప్రసాద్, చింతా గోపి, రమేష్, కే. కిరణ్ కుమార్, గార్లపాటి భాస్కర్, జయంతి నాగలింగం శాస్త్రి, శ్రీనివాస్, రేవతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెదగంట్యాడలో 4,758 మంది చిన్నారులకు పోలియో చుక్కలు



విశాఖపట్నం, జూన్ 28 ( పల్లె వెలుగు దినపత్రిక): పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా విశాఖపట్నం పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని 75వ వార్డు మాజీ కార్పొరేటర్ పులి లక్ష్మి బాయ్ మరియు సీనియర్ టీడీపీ నాయకులు పులి వెంకట రమణ రెడ్డి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని, దీనివల్ల భవిష్యత్తులో వైకల్యం దరిచేరదని పేర్కొన్నారు.ఈ పల్స్ పోలియో డ్రైవ్‌లో 0 నుండి 5 ఏళ్ల వయసు గల మొత్తం 5,007 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని వైద్యశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం ఈ ప్రాంతంలో 26 ప్రత్యేక బూత్‌లతో పాటు, అవసరమైన చోట సేవలు అందించడానికి ఒక మొబైల్ బూత్‌ను కూడా ఏర్పాటు చేశారు. అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమంలో మొదటి రోజే 4,758 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి రికార్డు నమోదు చేశారు.ఈ రోజు వివిధ కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారుల కోసం వైద్య సిబ్బంది ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు. జూన్ 29 మరియు 30 తేదీల్లో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, మిగిలిపోయిన పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఎవరూ కూడా పోలియో చుక్కలు వేయించుకోవడం మర్చిపోవద్దని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి. హేమలత, డాక్టర్ ఎం.సంపత్ బాబు, ఏఎమ్ఓ తనకాల సత్యనారాయణ, పర్యవేక్షకులు జగదాంబ పాల్గొన్నారు. అలాగే, క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు అంగన్వాడీ సహాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# జనసేన పార్టీ నిర్మాణ సారదుల సమాచార సేకరణ కమిటీలో పాల్గొన్న నంద్యాల జిల్లా జనసేన నాయకుడు దొడ్ల సురేష్ చౌదరి



నంద్యాల జూన్ 28 (ఆంధ్రప్రదేశ్ పల్లె వెలుగు దినపత్రిక): మంగళగిరి సికే కన్వెన్షన్ హాల్లో జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను , నంద్యాల జిల్లా జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ అధ్యక్షులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరిని , మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యనీ, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని, ↽ూమీ×ణజ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుని నంద్యాల పార్లమెంట్ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దొడ్ల సురేష్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేష్ చౌదరి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుంచి మొదలు కానున్న జనసేన పార్టీ జిల్లా కమిటీలు మరియు నియోజకవర్గ స్థాయి కమిటీలు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురించి వివరంగా తెలుసుకోవడం జరిగిందన్నారు.రేపటి నుంచి మొదలవుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలు ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకుడు పాల్గొని తమ పరిధిలోని పదవులకు దరఖాస్తు సమర్పించుకోవాలని కోరారు. ఈ అవకాశం కల్పించిన ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# డెక్కన్ సిమెంట్స్‌లో పల్స్ పోలియో శిబిరం నిర్వహణ




హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం భవానిపురంలోని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్‌లో ప్రభుత్వం చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ సవరం నాగ మల్లేశ్వరరావు ఫ్యాక్టరీ ఓహెచ్‌సీ ఆసుపత్రిలో స్థానిక ఆశా కార్యకర్త వనజాక్షితో కలిసి ప్రారంభించారు. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ సేకరించిన వివరాల ప్రకారం, అర్హత కలిగిన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సవరం నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సున్నా నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన బాలలే దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ అందిన సమాచారం మేరకు కార్యక్రమంలో స్థానిక తల్లిదండ్రులు, చిన్నారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీట్ రూట్ జ్యూస్‌ను అసలు రోజూ ఎంత మోతాదులో తాగాలి..?

# ఏ సమయంలో తాగితే మంచిది..?

బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. బీట్‌రూట్‌ను కొందరు వేపుడు చేస్తారు. కొందరు కూరగా చేసుకుని తింటే కొందరు సలాడ్ రూపంలో తింటారు. బీట్‌రూట్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. బీట్‌రూట్‌ను నేరుగా తినడం ఇష్టం లేకపోతే దాన్ని జ్యూస్‌గా చేసుకుని రోజూ తాగవచ్చు. రోజూ కనీసం 100 ఎంఎల్ మోతాదులో బీట్‌రూట్ జ్యూస్‌ను తాగితే చాలు, అనేక లాభాలు కలుగుతాయి. బీట్ రూట్ జ్యూస్‌ను సాధారణంగా ఉదయం సేవిస్తే మంచిది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి పోషకాలు లభిస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు. వ్యాధుల నుంచి బయట పడతారు.

**గుండె ఆరోగ్యానికి..**



బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి నైట్రేట్స్ లభించి మన శరీరంలో అవి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీని వల్ల రక్త



సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బీట్ రూట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే నైట్రేట్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి మన శరీరంలోని కణాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో కణాలకు ఆక్సిజన్ సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. శారీరక శ్రమ చేసేవారికి, వ్యాయామం చేసే వారికి బీట్ రూట్ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరానికి మళ్లీ చురుకుదనం వస్తుంది. మళ్లీ ఎలాంటి అలసట లేకుండా పని చేయగలుగుతారు.

**షుగర్ సమస్యకు..**

బీట్ రూట్‌లో బీటాలెయిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి బయట పడేస్తాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్ రూట్ చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ జ్యూస్‌ను తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో



మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ అదుపులో ఉంటుంది. బీట్ రూట్‌లో అధికంగా ఉండే బీటాలెయిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. వాపులకు గురికాకుండా చూస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు.

**ఏ సమయంలో తాగాలి..?**

బీట్ రూట్‌లో ఉండే బీటాలెయిన్ అనే సమ్మేళనం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్ రూట్ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ చేసేవారు తమ పనులకు ఒక గంట ముందు ఈ జ్యూస్‌ను తాగితే మేలు జరుగుతుంది. బీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజుకు 200 ఎంఎల్ వరకు తాగవచ్చు. కానీ బీట్ రూట్ జ్యూస్‌ను అధికంగా సేవిస్తే విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక అలాంటి వారు ఈ జ్యూస్‌కు దూరంగా ఉండాలి. బీపీ ఉన్నవారు ఉదయం ఈ జ్యూస్‌ను సేవించాలి. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇలా బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

---

## ఎండు కొబ్బరిని తినడం వల్ల ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

# రోజూ ఎంత మోతాదులో తినాలంటే..?

ఎండు కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో కూరలు చక్కని రుచి, రంగును కలిగి ఉంటాయి. ఎండు కొబ్బరిని స్వీట్ల తయారీలోనూ ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరితో తయారు చేసే స్వీట్లు ఎంతో రుచిగా ఉంటాయి. ఎండు కొబ్బరిలో అనేక ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ కొబ్బరిలో ఫైబర్, మినరల్స్ కూడా ఉంటాయి. దీని వల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. ఎండు కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ (%వీజుం%) ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. రోజూ ఎండు కొబ్బరిని నేరుగా కూడా తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. ఎండు కొబ్బరిని తినడం వల్ల అందులో ఉండే లారిక్ యాసిడ్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**%జీర్ణ వ్యవస్థకు..**

ఎండు కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే రోజూ మనకు కావల్సిన ఫైబర్ సులభంగా లభిస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఎండు కొబ్బరి ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండుకొబ్బరిలో ఉండే ఎంసీటీలు లివర్‌లో శక్తిగా మార్చబడతాయి. కనుక దీన్ని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు, అథ్లెట్లకు మేలు జరుగుతుంది. ఎంత పనిచేసినా అలసట, నీరసం రావు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎండు కొబ్బరిలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. ఇందులో ఉండే మాంగనీస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మెటబాలిజం పెరిగేలా చేస్తుంది.

**రక్తం వృద్ధి చెందేందుకు..**

ఎండు కొబ్బరిలో అధికంగా ఉండే కాపర్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఎర్ర రక్త కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎండు కొబ్బరిలో ఉండే ఐరన్ మనల్ని ఉల్లాసంగా మార్చి ఉత్తేజంగా ఉండేలా చేస్తుంది. నీరసం, అలసటను తగ్గిస్తుంది. ఎండు కొబ్బరిలో



సమృద్ధిగా ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా ఎండు కొబ్బరిని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

**ఎంత తినాలి..?**

ఎండు కొబ్బరి ఆరోగ్యకరమే అయినప్పటికీ దీన్ని రోజూ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. రోజుకు 2 టేబుల్ స్పూన్ల వరకు అంటే 15 నుంచి 30 గ్రాముల మేర తినవచ్చు. దీన్ని బెల్లంతో కలిపి తింటే ఇంకా మంచిది. దీని వల్ల పోషకాలను అధికంగా పొందవచ్చు. తురిమిన ఎండుకొబ్బరిలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. కనుక ఎండు కొబ్బరిని తినదలిస్తే నేరుగా తింటేనే మంచిది. ఎండు కొబ్బరిలో శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం మనకు రోజుకు లభించే క్యాలరీల్లో 5 శాతం వరకు క్యాలరీలు మాత్రమే శాచురేటెడ్ కొవ్వుల ద్వారా లభించాలి. కనుక కొలెస్ట్రాల్ లేదా గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మాత్రమే ఎండు కొబ్బరిని తినాల్సి ఉంటుంది. ఎండు కొబ్బరిని ఎట్టి పరిస్థితిలోనూ చక్కెరతో కలిపి తినకూడదు.

---

# జీలకర్ర నీళ్లను రోజూ పరగడుపునే తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీన్ని నేరుగా తినలేరు. కానీ జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే తాగవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే జీలకర్ర నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. జీలకర్రలో కుమినాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పరగడుపునే జీలకర్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.



---

## నిద్రించేటప్పుడు ఎడమ వైపు తిరిగి పడుకోవాలా..?

## కుడి వైపు తిరిగి పడుకుంటే ఏమవుతుంది..?



రాత్రి పూట నిద్రించేటప్పుడు చాలా మంది వివిధ రకాల భంగిమల్లో నిద్రిస్తుంటారు. కొందరు కేవలం వెల్లకిలా మాత్రమే పడుకుంటారు. కొందరు బోర్లా పడుకుంటారు. కొందరు మాత్రం ఏదైనా ఒక వైపు తిరిగి మాత్రమే నిద్రిస్తారు. అయితే రాత్రి పూట కేవలం ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలని, అలా నిద్రిస్తేనే మనకు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఆయుర్వేద కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటుంది. అయితే ఇందులో నిజం ఎంత ఉంది..? రాత్రి పూట ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలా..? కుడి వైపు తిరిగి నిద్రిస్తే ఏమవుతుంది..? వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఎడమ వైపు తిరిగి నిద్రించడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**%ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే..**

ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే జీర్ణాశయం, క్లోమగ్రంథి అదే వైపు ఉంటాయి కనుక గురుత్వాకర్షణ శక్తి వల్ల జీర్ణక్రియ మరింత వేగంగా కొనసాగుతుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణాశయం నుంచి పేగుల్లోకి కదులుతుంది. దీంతో అజీర్తి, కడుపు ఉబ్బరం, గుండెల్లో మంట వంటి సమస్యలు తగ్గుతాయి. గ్యాస్ట్రో ఎసోఫేజియల్ రిఫ్లక్స్ డిసీజ్ (%+జు=�ణ%) అనే సమస్య ఉన్నవారు కచ్చితంగా ఎడమ వైపు తిరిగి నిద్రించాలని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే దీని వల్ల ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయం ఆహారనాళం కింద ఉంటుంది. దీని వల్ల జీర్ణాశయంలోని ఆమ్లాలు తిరిగి ఆహారనాళంలోకి రాకుండా ఉంటాయి. దీంతో %+జు=ణ% నుంచి ఉపశమనం లభిస్తుంది. మాటి మాటికీ ఆహారం వల్ల త్రేన్పులు రాకుండా ఉంటాయి.

**గుండె ఆరోగ్యానికి..**

మన శరీరంలోని అతిపెద్ద రక్తనాళం అయిన అరోటా గుండెకు ఎడమ వైపు ఉంటుంది. కనుక ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే గురుత్వాకర్షణ శక్తి వల్ల శరీరానికి రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండెపై పడే భారం తగ్గుతుంది. అలాగే లింఫ్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. గర్భంతో ఉన్న మహిళలు ఎడమ వైపు తిరిగి నిద్రించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీని వల్ల గర్భంలో ఉన్న శిశువు భంగిమ సరిగ్గా ఉంటుంది. శిశువుకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. లివర్‌పై పడే భారం తగ్గుతుంది. తీవ్రమైన వెన్ను నొప్పి సమస్య ఉన్నవారు ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే వెన్నెముకపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్త సరఫరా మెరుగుపడి వెన్ను నొప్పి తగ్గుతుంది.

**కుడి వైపు తిరిగితే..**

అయితే ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలా.. కుడి వైపు తిరిగి నిద్రించకూడదా.. మాకు కుడివైపు మాత్రమే బాగా అలవాటు ఉంది అనుకునేవారు తమ సౌకర్యానికి అనుగుణంగా నిద్రించవచ్చు. కుడి వైపు నిద్రించడం వల్ల ఎలాంటి హాని జరగదు. కానీ %+జు=ణ% సమస్య ఉన్నవారు, గుండె ఆరోగ్యం కోసం, గర్భిణీలు ఎడమ వైపు తిరిగి నిద్రిస్తేనే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సౌకర్యం కన్నా ఆరోగ్య ప్రయోజనాలు ముఖ్యమని వారు అంటున్నారు. ఇక కుడి వైపు నిద్రించడం అలవాటు అయిన వారు అంత త్వరగా ఎడమ వైపును మార్చుకోలేరు. కానీ అలాంటి వారు కొన్ని రోజులు కష్టపడితే ఎడమ వైపు తిరిగి నిద్రించడం పెద్ద కష్టమేమీ కాదు. కనుక ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com